Regd No. H NL 18

ఏడ్రపతి 40 పైసలు

శుక్రవారం 22-8-75

రాయవరపు
శంకరయ్య & సన్స్
Cloth Merchants
ట్రంకురోడ్డు - నెల్లూరు
Tel : 138

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 34

పూర్ణా లాడ్జి
బ్రాహ్మణ భోజన హోటల్
సుబేదారుపేట - నెల్లూరు.
నిండు భోజనం
(రెండు చపాతీలతో)
2-25

## ప్రజలమేలే ఉద్దేశ్యమైనపుడు ప్రైవేటు-ప్రభుత్వం అనేతేడా ఏమిటి?

రెండువారాలక్రితం 'జమీన్ రైతు' జన వాణి శీర్షికలో మారటోరియంనుగూర్చి వ్రాస్తూ ఒక పాఠకుడు వెలిబుచ్చాడు- పేదవాడికి ఋణవిముక్తి కల్గించడంలో ప్రయివేటు-ప్రభుత్వం అనే తేడా వుండ కూడదు అని. నిజమేగదా! ప్రభుత్వ ఆశయం, వుద్దేశ్యం బలహీనుడికి సహాయ పడడమైనపుడు, ప్రభుత్వము-ప్రయివేటు అనే తేడా అర్థంలేనిదిగదా!

ఇప్పుడు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుండికంటే, చిన్నరైతు ప్రభుత్వం, ఇతర సహకార సంస్థలనుండి ఎక్కువ అప్పులు తీసుకొనివుంటాడు. అటువంట ప్పుడు ప్రయివేటు అప్పులకుమాత్రం మారటోరియం అంటే ఆ బలహీనుడికి వుప యోగమేముంది? అతనికి జరిగే సహాయ మేముంటుంది? అతనికి కలిగే లాభమే ముంటుంది?

ప్రభుత్వం లోతుగా ఆలోచించవలసిన విషయం యిది. ఆదికార ఆంధ్రప్రభుత్వం ఒక సంవత్సరంపాటు మారటోరియం ప్రకటిస్తూ ఆర్డినెన్సు తేబోతున్నదని ఆర్థిక మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఢిల్లీలో చెప్పారు. సంవత్సరమనేది పెద్ద వ్యవధి కాదు. ఏ ఋణదాతను బ్రతిమలాడుకున్నా ఆమాత్రం వ్యవధి యివ్వకుండాపోడు. అందువల్ల సంవత్సరంపాటు మారి టోరియం యిచ్చి ప్రభుత్వం సన్నకారు రైతుకుకాని, బలహీనుడికికాని వొరగబెట్టే దేమీలేదు. వాళ్ళకు నిజంగా సహాయం చేయదలచుకుంటే వ్యవధి యింక కొంత పెంచాలి. ప్రభుత్వం యిచ్చిన అప్పులకు, సహకార సంస్థలు, ఇతర బ్యాంకు ఋణా లకుకూడా వెసలుబాటు కల్గించాలి. లేకుంటే మారటోరియంవల్ల ప్రయోజనం లేదు.



అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బ్యాంకికి కోవూరులో 16తేది ప్రారంభోత్సవం జరుపు తున్న వ్యవసాయశాఖ డిప్యుటీడైరెక్టరు టి. కోటేశ్వరరావు. చిత్రంలో ఎడమవైపు పి. రామమూర్తి (నెల్లూరు స్టేట్‌బ్యాంకి మేనేజరు). కె. వెంకటేశ్వరరావు (కోవూరు కొత్తబ్యాంకి మేనేజరు). పి. శ్రీనివాసులు (స్టేట్‌బ్యాంకి నెల్లూరుటవరా బ్రాంచి మేనేజరు), కడివైపు చివరన కోవూరు సమితిపతి కాటంరెడ్డి వెంకట రామరెడ్డి.

ప్రభుత్వం తెస్తానని ప్రకటనచేస్తున్న మారిటోరియం వల్ల ప్రజలకు కలిగేలాభం కంటే, నష్టమే ఎక్కువగా వున్నదని పిస్తుంది. ధాన్యం మార్కెట్ స్తంభించి పోవడం, ధరలు పడిపోవడంవల్ల పల్లెలో పైసా కనపడడంలేదు; సామాన్యరైతులు, యితరులు గిజగిజలాడిపోతున్నారు. దానికి తగినట్టు మారిటోరియం అనేసరికి, యిచ్చే వాడుకూడా చెయ్యి వెనక్కు తీసుకుంటు న్నాడు. పల్లె జీవనం త్రిశంకుస్వర్గమే అయింది.

ప్రభుత్వం ఈపరిస్థితిని గమనించిందా?

ఆంధ్రప్రభుత్వం ఒక ఆర్డినెన్సు ప్రక టించింది. ఇదీ ప్రభుత్వము - ప్రయివేటు అనే తేడాలేనివుంది.

మునిసిపాలిటీ లకాని పట్టణాలలో, గ్రామాలలో పేదవాడు ఎవరిస్థలంలోనైనా ఇల్లువేసుకొని కాపురముంటుంటే, అస్థలం మీద అతనికి ఆగస్టు 14తేది నుండి హక్కు ఏర్పడుతుంది. దానికోదో నామకార్థపు పరి హారం వుంది; అది వాడే వాయిదాల పద్ధ తిలో చెల్లించుకోవాలి. మునిసిపాలిటీల్లో కాని, ప్రభుత్వస్థలాల్లోకాని అటువంటి హక్కు సంక్రమించదు.

రైతుల పొలాల్లో కావలాకు యానా దులు గీనాదులు గుడిసెలు వేసుకొని వుంటారు. ఎవరైనా రైతు తన అవసరం కొద్దికాని, దయతోకాని- యిల్లులేని వాడికి తన స్థలంలో యిల్లు వేసుకొనే సౌకర్యం కల్పించివుంటాడు. అవన్నీ ఈ ఆర్డినెన్సు ప్రకారం కాపురముండే పేద వాడికి దత్తమైపోతాయి. ఖాళీగావున్న ప్రభుత్వ బంజరుభూమిలో ఎవరికి అడ్డం లేకుండా, ఎవరికీ అసౌకర్యం కలగకుండా యిళ్ళు వేసుకొనివుండే పేదవాడికి అటు వంటి స్థలంమీద హక్కురాదు. ఇది

-కొరవ 4వ పేజీలో



16 తేది నెల్లూరులో జరిగిన మైకా కార్మికసంక్షేమ కేంద్ర సలహా సంఘ సమావేశంలో వుపన్యసిస్తున్న కేంద్ర లేబర్‌శాఖ కార్యదర్శి, సలహా సంఘ అధ్యక్షుడు ఎన్. పి. దూబే (మధ్యలో వున్న వ్యక్తి). కడివైపున చివర [illegible]

## మైకా కార్మికులకు మంచిరోజులు రాబోతున్నాయి!

మైకా కార్మిక సంక్షేమనిధి కేంద్ర సలహా సంఘ సప్తమ సమావేశం 16 తేది టి.వ. హాల్లో జరిగింది. బీహారు, రాజస్తాన్, ఢిల్లీ వగైరా ప్రాంతాలనుండి సభ్యులు, అధి కారులు హాజరయ్యారు జాతీయస్థాయిలో జరిగిన ఈ సమావేశానికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి రావ ల్సింది: కానీ ఎందువల్లనో ఆయన రాక రద్దయ్యింది. మంత్రిగారి బదులు, వారి 'సందేశోపన్యాసం' వచ్చింది.

మైకా అంటే గూడూరు; గూడూరంటే మైకా. 25 మైళ్ళలో మైకాకేంద్రం వుండగా, ఈ సమావేశం నెల్లూర్లో ఎందుకు ఏర్పా టైందో తెలియదు. కేంద్ర సలహా సంఘ సభ్యులు గూడూరు, కలిచేడు వగైరా మైకా ప్రాంతాలను చూచి, కార్మికుల యోగ క్షేమాలు ప్రత్యక్షంగా తెలుసుకొనివుంటే బాగుండేదికదా?

కేంద్ర కార్మికశాఖ కార్యదర్శి ఎన్. పి దూబె సమావేశాన్ని అధ్యక్షించారు; రఘు నాథరెడ్డిగారి సందేశాన్ని చదివి వినిపిం చారు ప్రధాని ఆర్థిక కార్యక్రమాల దృష్ట్యా మైకా కార్మికుల జీవన ప్రమాణాలను పెంచే బాధ్యత రాష్ట్రప్రభుత్వాలమీద, సంక్షేమ సంఘంమీద వుందని రఘునాథరెడ్డి వ్రాసి పంపారు. మైకా కార్మికులకు గృహవసతి కల్పించడంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్న దట. తక్కువ ఖర్చుతో నిర్మించే యిళ్ళకు ప్రభుత్వం యిచ్చే సబ్సిడీ 75 శాతం దాకా పెంచబోతున్నారట అంటే యిప్పటిదా క యిళ్ళకు యిచ్చేది రు 1600 లు యిస్తుంటే, దాన్ని రు 5000 లకు పెంచబోతున్నా

> నెల్లూరులో
> మైకాకార్మిక సంక్షేమ
> కేంద్ర సంఘ
> సమావేశం

మాట. స్వగృహ నిర్మాణపథకం క్రింద యిచ్చే సబ్సిడీ రు 400 లనుండి రు 600 లకు పెంచి, ఒక్కొకార్మికుడికి నష్టిలేకుండా రు 900 లు అప్పుగా యిస్తారట

మనదేశంనుండి ఎగుమతి అయ్యే మైకా మీద సెస్సు రెండున్నర శాతంనుండి మూడున్నర శాతానికి పెంచినందుకు రఘు నాథరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

బీహారు మైకా లేబర్ యూనియన్ అధ్య క్షుడు జి. వి. రాఘవన్ మైకా ఎగుమతుల

—కొరవ 5వ పేజీలో

అత్యవసర పరిస్థితిలో మీ పాత్రకూడా వుంది-

• కష్టించి పనిచేయండి • అధికోత్పత్తిని సాధించండి • క్రమశిక్షణను పాటించండి

